తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
11- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna




# పండగొచ్చేసింది



నగర వాసుల పల్లెబాట
టోల్ ప్లాజాల వద్ద రద్దీ

పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం
పట్నం పల్లె బాట

సంక్రాంతి పండుగకు
సొంతూళ్లకు వెళ్తున్న నగరవాసులు

కిక్కిరిసిన బస్టాండ్లు,
రైల్వేస్టేషన్లు

విజయవాడ హైవేపై కిలో
మీటర్ల మేర నిలిచిపోయిన
వాహనాలు

**హైదరాబాద్/చౌటుప్పల్, జనవరి 10 తరంగాలు:**
సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని ప్రజలు తమ సొంత ఊళ్ల బాట పట్టారు. శుక్రవారం నుంచే హైదరాబాద్‌లోని పలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పెద్ద ఎత్తున రద్దీ కనిపించింది. శని, ఆదివారాల్లో కూడా ఈ రద్దీ కొనసాగనుంది. అలాగే హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వేలాది మంది సొంతూళ్లకు వెళ్తుండటంతో టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ తీవ్రంగా ఉంది. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు.కాగా హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీ, మైత్రివనం, ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి ప్రధాన బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి, బస్సుల కోసం జనం వేచి చూస్తున్నారు. అలాగే సికిందరాబాద్, నాంపల్లి, లింగంపల్లి, చర్లపల్లి రైల్వే స్టేషన్ల వద్ద కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉన్నారు. జనం రద్దీతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద సంక్రాంతి సందడి కనిపిస్తోంది. నగరంలోని పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిందిముఖ్యంగా సిటీ కాలేజీ, ఎంజే మార్కెట్, బేగంబజార్, హైకోర్టు, అఫ్జల్‌గంజ్, నయాపూల్ తదితర చోట్ల పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టారు. వాహనాలు క్రమ పద్ధతిలో వెళ్లేలా చూస్తున్నారు విజయ వాడ హైవేపై ట్రాఫిక్ జామ్‌పండుగ కోసం సొంతూళ్లకు వెళుతున్న ప్రయాణికులతో హైదరాబాద్---- విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65) కిక్కి రిసిపోయింది. శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణం, పంతంగి టోట్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పండుగ

వివరాలు2లో..

మన శంకర వరప్రసాద్ సినిమాకు టికెట్
# ధరల పెంపుకు అనుమతి

- ప్రీమియర్ షోకు రూ.600 నిర్ణయం
- వారం రోజుల పాటు అదనపు ధరలు వసూలు చేసుకునే వెసులుబాటు
- ప్రభాస్ రాజాసాబ్‌కు ఎదురైన జాప్యంపై చర్చ



**హైదరాబాద్, జనవరి 10 తరంగాలు:**
తెలంగాణలో మన శంకర వరప్రసాద్ సినిమాకు టికెట్ ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ సినిమా ప్రీమియర్ షో టికెట్ ధరను రూ. 600గా నిర్ణయించడంతో పాటు, విడుదలైన మొదటి వారం రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ. 50, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా వసూలు చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సినిమాకు సంబంధించి హీరో చిరంజీవి నటిస్తున్న చిత్రానికి విడుదలకు రెండు రోజుల ముందే ప్రభుత్వం అనుమతి ఇవ్వడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా

వివరాలు2లో..

తీర భద్రతకు
# మరింత బలం

గుజరాత్--దామన్
దీవ్ తీరంలో 'సాగర్ కవచ్ణ సంయుక్త విన్యాసాలు
అనేక శాఖల సమన్వయంతో విజయవంతమైన భద్రతా అభ్యాసం



2లో..

మియాపూర్‌లో
# హైడ్రా భారీ ఆపరేషన్

మూడు వేల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమి పరిరక్షణ
- సర్వే నంబరు 44లో 15 ఎకరాలకు పైగా భూమి స్వాధీనం
- అక్రమ కబ్జాలపై కఠిన చర్యలు



2లో..

# తెలంగాణను ప్రపంచ ఆవిష్కరణ రాజధానిగా తీర్చిదిద్దాలి




- కృత్రిమ మేధ, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలతో ముందడుగు
- సాంకేతికత సమాజ సేవకు ఉపయోగపడాలి
- బిట్స్ పిలానీ--హైదరాబాద్ ప్రాంగణంలో గ్లోబల్ అలుమ్ని సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జనవరి 10 తరంగాలు:**
తెలంగాణను ప్రపంచ స్థాయి ఆవిష్కరణల రాజధానిగా అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బిట్స్ పిలానీ--హైదరాబాద్ ప్రాంగణంలో జరిగిన బిట్స్ అలుమ్ని అసోసియేషన్ గ్లోబల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కృత్రిమ

వివరాలు2లో..

# పట్నాన్ని తలపిస్తున్న మేడారం

వనం పట్నమైంది..
19న సీఎం రేవంత్‌రెడ్డి
చేతుల మీదుగా ఆవిష్కరణ
ఈ సారి మహాజాతరకు సరికొత్త శోభ ఆహ్వానం
శిలాకృతుల్లో ఆదివాసి సంస్కృతికి జీవం



2లో..

వికసిత్ భారత్ జీ-రామ్-జీ
# పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి



- పేదలకు ఉపాధి, గ్రామాల్లో ఆస్తుల సృష్టే లక్ష్యం
- లబ్ధిదారులకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశం
- సీఎం క్యాంపు కార్యాలయంలో పథకంపై సమీక్ష

**అమరావతి, జనవరి 10 తరంగాలు:**
పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో దీర్ఘకాలిక ఆస్తులు సృష్టించే దిశగా వికసిత్ భారత్ జీ--రామ్--జీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వివరాలు2లో..

# నెలలో ఒకరోజైనా గ్రామాల్లో సేవలందించాలి

- పేదలకు వైద్యసేవలే నిజమైన సమాజ సేవ
- వైద్యులు దేవుళ్లతో సమానం: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన



కాకినాడ, **జనవరి 10 తరంగాలు:**
వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒకరోజైనా గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు వెళ్లి పేద ప్రజలకు వైద్య సేవలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. వైద్యులు సమాజానికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని, పేదలకు చికిత్స అందించడమే నిజమైన సేవాభావమని ఆయన పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న నూతన

వివరాలు2లో..

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

ఆదివారం 11-1-2026

### మన శంకర వరప్రసాద్ సినిమాకు టికెట్

# ధరల పెంపుకు అనుమతి

మొదటి పేజీ తరువాయి

మారింది. గతంలో పలువురు నిర్మాతలు, హీరోలు టికెట్ ధరల పెంపు కోసం చివరి నిమిషం వరకూ ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఎదురైన సందర్భాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. మరోవైపు, హీరో ప్రభాస్ నటించిన రాజాసాబ్ సినిమాకు టికెట్ ధరల అనుమతుల విషయంలో చివరి వరకూ జాప్యం జరగడం, పలు అడ్డంకులు ఎదురవడం అప్పట్లో తీవ్ర చర్చకు దారి తీసింది. అదే నేపథ్యంలో ఇప్పుడు మన శంకర వరప్రసాద్ సినిమాకు ముందుగానే అనుమతులు రావడం వివాదాలకు తావిస్తోంది. టికెట్ ధరల పెంపు వల్ల నిర్మాతలకు కొంత ఊరట లభించినా, ప్రేక్షకులపై అదనపు భారం పడుతుందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయాల్లో సమానత్వం, స్పష్టమైన విధానం అవసరమని సినీ అభిమానులు, ప్రేక్షక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. భవిష్యత్తులో అన్ని సినిమాలకు ఒకే విధమైన మార్గదర్శకాలు అమలు చేయాలన్న డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది.

## తీర భద్రతకు మరింత బలం

అహ్మదాబాద్, జనవరి 10 తరంగాలు:

తీర భద్రతా విధానాల ప్రభావాన్ని పరీక్షించేందుకు, తీర రక్షణ వ్యవస్థ పటిష్టతను ప్రదర్శించేందుకు భారత తీర రక్షక దళం వాయవ్య ప్రాంతం ఆధ్వర్యంలో 'సాగర్ కవచ్--02/2025' అనే సంయుక్త భద్రతా విన్యాసాలు నిర్వహించింది. జనవరి 6, 7 తేదీల్లో గుజరాత్ రాష్ట్రం మరియు దామన్ మరియు దీవ్ తీర ప్రాంతాల్లో మొత్తం 2,394 కిలోమీటర్ల మేర ఈ విన్యాసాలు సాగాయి. ఈ వ్యాయామంలో 17కు పైగా ప్రభుత్వ విభాగాలు, ఒక ప్రధాన నౌకాశ్రయం, 31 చిన్న నౌకాశ్రయాలు పాల్గొన్నాయి. వాయు, సముద్ర మార్గాల్లో వినియోగించే వందకు పైగా పరికరాలు, నౌకలు, విమానాలు ఈ అభ్యాసంలో భాగమయ్యాయి. సముద్ర మార్గం నుంచి వచ్చే ముప్పులను అనుకరణగా సృష్టించి, వాటిని సంయుక్తంగా ఎలా ఎదుర్కోవాలన్న దానిపై దృష్టి సారించారు. తీర రక్షక దళం, నౌకాదళం, వాయుసేన, సరిహద్దు భద్రతా దళం, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం, కస్టమ్స్, రాష్ట్ర పోలీసు, మరిన్ పోలీసు తదితర విభాగాల మధ్య సమన్వయం ఈ విన్యాసాల్లో స్పష్టంగా కనిపించిందని అధికారులు తెలిపారు. పరస్పర సమాచార మార్పిడి, వేగవంతమైన స్పందన విధానాలు సమర్థంగా అమలయ్యాయని పేర్కొన్నారు. ఈ సంయుక్త విన్యాసాల ద్వారా దేశ తీర భద్రత మరింత బలపడిందని, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరిగిందని తీర రక్షక దళం వెల్లడించింది. దేశ సముద్ర సరిహద్దుల రక్షణకు ఇలాంటి విన్యాసాలు కీలకమని అధికారులు అభిప్రాయపడ్డారు.

## నెలలో ఒకరోజైనా గ్రామాల్లో సేవలందించాలి

మొదటి పేజీ తరువాయి

భవనాల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వైద్యో నారాయణో హరి అంటారు. అంటే వైద్యులు దేవుళ్లతో సమానం. తల్లిదండ్రులు జన్మనిస్తే, డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారు" అని వ్యాఖ్యానించారు. రంగరాయ మెడికల్ కళాశాల వైద్య విద్యతో పాటు మానవత్వం, సేవాభావాన్ని నేర్పే సంప్రదాయాన్ని కొనసాగిస్తోందని ప్రశంసించారు. 1958లో ప్రారంభమైన రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ద్వారా ప్రతిరోజూ వేలాది మంది పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నదని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పనిచేస్తూ ప్రతి సంవత్సరం వందలాది మంది వైద్యులను దేశానికి అందిస్తున్నదన్నారు. డాక్టర్ ఎం.వి. కృష్ణారావు, కల్నల్ డాక్టర్ డి.ఎస్. రాజు వంటి పెద్దల కృషితో, అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి చేతుల మీదుగా వంద మంది విద్యార్థులతో ఈ కళాశాల ప్రారంభమైందని గుర్తు చేశారు. కళాశాల పునాదుల్లోనే సేవాగుణం దాగి ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. దాతల దాతృత్వం, ప్రభుత్వ సహకారంతో ఏర్పడిన ఈ సంస్థ భావి తరాలకు ప్రతిభావంతులైన వైద్యులను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు సంఘంగా ఏర్పడి రూ. 10.11 కోట్ల వ్యయంతో నూతన భవనాల నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. బయోకెమిస్ట్రీ విభాగం, పరిపాలనా కార్యాలయాలు, లెక్చర్ హాళ్లు, నర్సింగ్ ల్యాబ్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఈ భవనాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇది రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని న్నారు. యువత భవిష్యత్తు గురించి ప్రభుత్వం నిరంతరం ఆలోచిస్తోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. యువతలో విశాల దృక్పథం రావాలని, కుల, మత, ప్రాంత బేధాల ఆలోచనలు వద్దని సూచించారు. విద్యా, వైద్య సంస్థలకు దాతలు పెద్ద మనసుతో చేసిన దానాలు అందరికీ ఉపయోగపడాలన్న సదుద్దేశంతోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వం, కళాశాల, పూర్వ విద్యార్థులు కలిసి పనిచేస్తే రంగరాయ మెడికల్ కళాశాల మరింత ముందుకు వెళ్లడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశా

### తెలంగాణను ప్రపంచ
### ఆవిష్కరణతెలంగాణను ప్రపంచ ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

మేధ, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలు, సాంకేతికతను నైతికంగా వినియోగించడమే భవిష్యత్ అభివృద్ధికి పునాది అని మంత్రి స్పష్టం చేశారు. సాంకేతిక విద్య డిగ్రీలకే పరిమితం కాకుండా, జాతీయ సేవకు, స్వావలంబన భారత్ లక్ష్యాలకు దోహదపడే విధంగా వాస్తవ జీవితంలో ఉపయోగపడాలని అన్నారు. డిజిటల్ మౌలిక వసతుల్లో దేశానికి ఉన్న బలాన్ని, తెలంగాణలో అమలవుతున్న డేటా మార్పిడి వేదికను ఉదాహరణగా ప్రస్తావించారు. కృత్రిమ మేధ యుగంలో సమన్వయం, నైతిక విలువలు, సమాచార గోప్యత, ప్రజల విశ్వాసమే దీర్ఘకాల విజయానికి కీలకమని శ్రీధర్ బాబు తెలిపారు.

# పండగొచ్చేసింది

మొదటి పేజీ తరువాయి

సెలవులు మొదలవడంతో వేలాది మంది ఒకేసారి బయలు దేరడం, దీనికితోడు హైవేపై జరుగుతున్న నిర్మాణ పనులు కూడా తోడవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయిఈ నేపథ్యంలో ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్లో చిక్కుకోకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిం చారు. గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగో లు, నెల్లూరు వైపు వెళ్లే వాహనదారులు విజయవాడ హైవేకు బదులుగా నాగార్జున సాగర్ హైవే మీదుగా ప్రయాణించడం మేలని పోలీసులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నుంచి బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకుని సాగర్ హైవేలోకి ప్రవేశించవచ్చుఈ మార్గం కాస్త దూరం ఎక్కువై నా, ట్రాఫిక్ లేకుండా సాఫీగా ప్రయాణం సాగించవచ్చని చెబుతున్నారు. సాధారణ మార్గంలో పంతంగి టోల్ప్లాజా వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అలాగే ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. ఓఆర్ఆర్ మీదుగా ఘట్కేసర్ వద్ద ఎగ్జిట్ తీసుకుని వరంగల్ హైవేపైకి చేరుకుని, అక్కడి నుంచి భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చుచిట్యాల నుంచి నార్కట్పల్లిని దాటితే ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తగ్గుతాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఆదివారం చౌటుప్పల్లో జరిగే వారంతపు సంతతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని




పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండుగ రద్దీకి సంత కూడా తోడైతే పరిస్థితి తీవ్రంగా మారుతుందని, కాబట్టి ఆదివారం ప్రయాణించే వారు కచ్చితంగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచు కోవాలని సూచిస్తున్నారు. వాహనదారులు ఓపికతో వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

# పట్నాన్ని తలపిస్తున్న మేడారం

మేడారం, జనవరి 10 తరంగాలు:

మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధితో మేడారం పట్టణాన్ని తలపిస్తోన్నది. రూ.101 కోట్లతో సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువయ్యే జాతర గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించారు. మేడారం నలువైపులా నాలుగు లైన్ల రహదారులుగా విస్తరించారు. జంపన్న వాగులో శాశ్వత ప్రాతిపదికన పనులు చేశారు. విద్యుత్, తాగునీరు, మెరుగైన రవాణా, వసతి సౌకర్యం ఏర్పాట్లు చేశారు. జంక్షన్లను గిరిజన సంప్రదాయం ఉట్టిపడే విధంగా కళాకృతులు ఏర్పాటుచేసి సుందరీకరిం చారు. దీంతో ములుగు నుంచి మేడారం వరకు తాడ్వాయి, జంగాలపల్లి జంక్షన్ల వద్ద ప్రత్యేక ఆకర్షణ సంతరించుకుంది. దీంతో ప్రపంచంలో అతిపెద్ద గిరిజన జాతరల్లో ఒకటిగా పేరు గడించి, కోట్లాది భక్తులకు ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఈసారి సరికొత్త మురిపం సంతరించుకుని.. భక్తజనకోటికి ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు స్వాగతం పలుకనుంది. తరలివచ్చే అశేషజనవాహినిని ఆధ్యాత్మికతతో కనువిందు చేయనుందిశిలలపై బొమ్మలు చెక్కిన 250 మంది శిల్పులుఆంధ్రప్రదేశ్లోని అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతంలో ప్రత్యేకంగా వెలికి తీసిన గ్రానైట్ రాళ్లను నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు తరలించి శిల్పులతో కళాకృతులు చెక్కించారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతిలాల్ పర్యవేక్షణలో సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్కు చెందిన డాక్టర్ మైపతి అరుణ్, 15 మంది విద్యార్థులు రాతి శిలల చిత్ర రూపకల్పనలో భాగస్వాములయ్యారు. వంశపారంపర్య పూజారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధుల సమ్మతి, సూచనలు, ఆదేశాల ప్రకారం 250 మంది శిల్పులు రాతి శిలలపై బొమ్మలు చెక్కారుపునర్నిర్మాణంలో వనదేవతల పూజల్లో విశిష్టతపునర్నిర్మాణంలో వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తూరి వంటి పన్నెండు రకాల చెట్లను, 140 రకాల కు చెందిన ఆయుర్వేద మొక్కలను పెంచడానికి రూపకల్పన చేశారు. సుందరంగా చెక్కించిన రాతి శిలలను భారీ క్రేన్లతో వందలాదిమంది కార్మికులు, స్తపతులు, శిల్పులు, అధికారులు, స్వయంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ నిరంతర పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. దీంతో మేడారం గద్దెల సరికొత్త రాతిశిలా ప్రాంగణాన్ని ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రారంభించనున్నారు. శిలలపై 750 పేర్లు.. 7 వేల బొమ్మలప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కారు. సమ్మక్క రాయి బంధానీ 5వ గొట్టు వంశానికి సంబంధించి ఇంటి దైవం ఒక కొమ్ము ఉండే దుప్పి, రెండువైపులా అడవి దున్న కొమ్ములు, నెమలి ఈకల చిత్రాలను తోరణం అగ్రభాగాన చెక్కారు. ఇక మిగతా శిలలపై మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు గొట్టుల వంశానికి చెందిన చరిత్రలు, వారు పూజించిన జంతువులు జీవనశైలిని తెలిపే చిత్రాలను చెక్కారు. మొత్తంగా 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి 7వేల బొమ్మలు రాతి శిలలపై చెక్కించారు. తాళపత్రాల్లో లభించిన ఆధారాల ప్రకారం కోయవంశీల చరిత్రను గద్దెల ప్రాంగణం రాతి ప్రాకారాలపై చిహ్నాలను, బొమ్మలను చెక్కించారు. 1969లో దేవాదాయ శాఖ పరిధిలోకి. 1940 వరకు పూర్తిగా ఆదివాసి గిరిజనులు మాత్రమే నిర్వహించుకునే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. బాహ్య ప్రపంచం గుర్తింపు పొందిన తర్వాత వనదేవతలను ఇలవేల్పుగా కొలుస్తూ గిరిజనేతరులు కూడా లక్షల్లో జాతరకు తరలివచ్చారు. దీంతో 1969లో ఈ జాతరను ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధిలోకి చేర్చింది. అప్పటి నుంచి ప్రతి రెండేళ్ల కోమారు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జాతరను నిర్వహిస్తోంది. 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించింది. 2014లో తిరిగి తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది.

# మియాపూర్లో హైడ్రా భారీ ఆపరేషన్

-మియాపూర్ / రంగారెడ్డి జిల్లా, జనవరి 10 తరంగాలు:

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ విలేజ్ మక్తా మహబూబ్ పేటలో హైడ్రా విభాగం భారీ ఆపరేషన్ నిర్వహించింది. సర్వే నంబరు 44లో అక్రమ ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, సుమారు మూడు వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన భూమిని కాపాడింది. ప్రజావాణికి గతంలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇదే సర్వే నంబరులో ఇప్పటికే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా గతంలోనే స్వాధీనం చేసుకుంది. మియాపూర్--బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై సుమారు రెండువందల మీటర్ల మేర ఏర్పాటు చేసిన పద్దెనిమిది షెడ్లను కూడా అప్పుడే తొలగించింది. తాజా విచారణలో సర్వే నంబరు 44లో పదిహేను ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాలో ఉన్నట్లు హైడ్రా నిర్ధారించింది. ఇటీవల ప్రభుత్వ భూములకు సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్లు, సంబంధిత ఉప రిజిస్ట్రార్పై చర్యల నేపథ్యంలో హైడ్రా మరోసారి విస్తృత స్థాయి విచారణ చేపట్టింది. తప్పుడు పత్రాలతో అక్కడి నలభై మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు



గుర్తించింది. సర్వే నంబరు 159కు సంబంధించిన భూమి పత్రాలను ఉపయోగించి, సర్వే నంబరు 44లో ఎకరన్నర వరకూ ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ భూమి ప్రభుత్వానికి చెందిందని స్పష్టంగా తెలియజేస్తూ హైడ్రా బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు

## వికసిత్ భారత్ జీ-రామ్-జీ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి



మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ పథకంపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జనసేన పార్టీ తరపున మంత్రి కందుల దుర్గేష్ కూడా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ (గ్రామీణ్) --- జీ--రామ్--జీ పథకం అంశాలను ప్రజలకు, లబ్ధిదారులకు స్పష్టంగా వివరించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక ఆస్తులను సృష్టించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పది సూత్రాల ఆధారంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకుని, ఆ దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. నిర్దేశించుకున్న పది సూత్రాల అమలుకు జీ--రామ్--జీ పథకం కీలకంగా ఉపయోగపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పథక అమలులో పారదర్శకత, వేగం ఉండాలని, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే విధంగా ఈ పథకాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పాల్గొన్న నేతలు, అధికారులు నిర్ణయించారు

### కేటీఆర్కు మరో ప్రతిష్టాత్మక

# అంతర్జాతీయ ఆహ్వానం

- హార్వర్డ్ విశ్వవిద్యాలయ ఇండియా సదస్సులో ప్రసంగించనున్న కేటీఆర్
- తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంపై ప్రపంచ వేదికలో చర్చ
- ఫిబ్రవరి 14, 15 తేదీల్లో సదస్సు నిర్వహణ



హైదరాబాద్, జనవరి 10 తరంగాలు:

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా పనిచేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి కేటీఆర్ కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం లభించింది. అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించనున్న 23వ ఇండియా సదస్సులో ప్రసంగించాల్సిందిగా నిర్వాహకులు కేటీఆర్ను ఆహ్వానించారు"మన ఊహించుకుంటున్న భారతు అనే భావనతో ఈ సదస్సును ఫిబ్రవరి 14, 15 తేదీల్లో హార్వర్డ్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ వేదికపై తెలంగాణ అభివృద్ధి నమూనా, పరిపాలనలో సాంకేతిక వినియోగం, పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై కేటీఆర్ ప్రసంగించనున్నార గతంలో నూ పలు అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ ప్రగతిని వివరించిన కేటీఆర్, ఈ సదస్సు ద్వారా భారత్ భవిష్యత్ దిశ, యువత పాత్ర, ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలపై తన ఆలోచనలను ప్రపంచ మేధావులతో పంచుకోనున్నారు. ఇది తెలంగాణకు మరోసారి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చే అవకాశంగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయిఈ ఇండియా సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తలు, విధాన నిర్ణేతలు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేదికపై కేటీఆర్కు లభించిన ఆహ్వానం తెలంగాణ అభివృద్ధి ప్రయాణానికి ప్రపంచ స్థాయిలో లభించిన గౌరవంగా భావిస్తున్నారు.

## తీపికబురు కోసం ఉద్యోగుల ఎదురుచూపు!

హైదరాబాద్, జనవరి 10 తరంగాలు:

ఈ సంక్రాంతికి రాష్ట్ర ప్రభుత్వం తమకేమైనా తీపికబురు చెప్పకపోతుందానని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీల్లో కనీసం ఏదైనా ప్రకటించకపోతుందానని కళ్లల్లో ఒత్తులు వేసుకొని చూ స్తున్న పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియా వేదికగా దీనిపై తీవ్ర చర్చ నడుస్తోంది. పెండింగ్ డీఏలు, ఈహెచ్ఎస్ స్కీం అమలు, పీఆర్సీని ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎప్పటి నుంచో కోరుతున్నారుఅ యితే ఈ సంక్రాంతికి ఈ హామీలకు సంబంధించి ప్రభుత్వం గుడ్న్యూస్ను చెప్తుందా? లేదా? అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఆరు నెలలకోసారి డీఏ విడుదల చేస్తామని గతంలోనే హామీ ఇచ్చింది. ఉద్యోగుల జేఏసీ చేపట్టిన ఆందోళన నేపథ్యంలో గతంలో రెండు డీఏలను ప్రకటిస్తున్నామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక డీఏను విడుదల చేసి మరోకటి ఆరు నెలల తర్వాత ఇస్తా మని గతేడాది డిసెంబర్కు గడువు విధించింది. అయితే జనవరి వచ్చినా ఇంత వర కూ ఆ డీఏ ప్రకటించలేదు. పైగా ఈ ఏడాది జనవరితో కలుపుకుంటే కొత్తగా ఐదు డీఏలు పెండింగ్లో ఉన్నట్లవుతుంది. ఇందులో కనీసం రెండు డీఏలను ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కానీ, ప్రభుత్వం మాత్రం గతంలో ప్రకటించిన డీఏను ఇచ్చే యోచనలో ఉన్నట్లుగా ఉద్యోగ సంఘాల నేతలు ద్వారా తెలుస్తోంది. ఉద్యోగుల ఈహెచ్ఎస్ స్కీం(ఉద్యోగుల హెల్త్ స్కీం)ను ప్రభు త్వం కొంతకాలంగా నాన్చుతూ వస్తోంది. ప్రస్తుతమున్న ఆరోగ్య కార్డులపై క్యాష్లెస్ ట్రీట్మెంట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగులకు అందడంలేదుఅయితే ఉద్యోగులు, ప్రభుత్వం సమాన వాటాతో ఆరోగ్య కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై మంత్రివర్గ సబ్ కమిటీ కూడా ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

# సోమనాథ్ ఆలయం భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక

### బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సోమనాథ్ స్వాభిమాన పర్వం సందర్భంగా కాశిబుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజలు



వరంగల్ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : సోమనాథ్ ఆలయం విధ్వంసాన్ని, భయాన్ని, కాలాన్ని సైతం జయించిన అపూర్వమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు.సోమనాథ్ ఆలయంపై జరిగిన దాడులకు వెయ్యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, అలాగే 1951లో జరిగిన ఆలయ పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు (అమృతోత్సవం) పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని, భారత ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 11న సోమనాథ్ క్షేత్రంలో ప్రారంభించనున్న సహస్ర సంకల్ప యాత్రకు మద్దతుగా దేశవ్యాప్తంగా బిజెపి చేపడుతున్న సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమంలో భాగంగా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ శివాలయంలో బిజెపి శ్రేణులతో కలిసి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రత్యేకంగా అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, ఎన్నో దాడులు జరిగినప్పటికీ భారత సంస్కృతి, సనాతన ధర్మ అస్తిత్వాన్ని ఎవరు దెబ్బతీయలేకపోయారని, సోమనాథ్ ఆలయం భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు.ధర్మం, సంప్రదాయం, ఆచార వ్యవహారాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఈ స్వాభిమాన పర్వ్ ద్వారా యువతలో జాతీయ భావన మరింత బలోపేతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,జిల్లా మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఖిలావరంగల్, జనవరి 10,తరంగాలు: నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముగ్గులు (రంగోలి), కైట్ ఫెస్టివల్ పోటీలను ప్రారంభించారు. పిండి, రంగు పొడులు, పువ్వులతో విద్యార్థులు వారి అద్భుతమైన కళా ప్రదర్శనలతో అందమైన ఆకృతులతో పోటీపడి వేసిన ముగ్గులు చూడముచ్చటగా ఉన్నాయి. గాలిపటాలు, ముగ్గులతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో ముగ్గు చాలా ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని, ఇంటి ఎదుట వేసే ముగ్గు కేవలం అలంకారమేగాక శుభప్రతీకం, సాంస్కృతిక విలువల ప్రతిబింబం కూడా అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు కేవలం కళా ప్రదర్శనలే కాదు; మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యత, ఆనందానికి ప్రతీకలు అని అన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకత, కళాప్రతిభను వెలుగులోకి తీసుకొనిరాడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఎ సుష్మిత, కె గౌతమి, ఎం రమ్య, జి లీనా శ్రీ, జి బాల ప్రభ, పి స్రవంతి, పి సుప్రియ, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 99 టీవీ ఛానల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కొరివి జనవరి 10 తరంగాలు:99 డిజిటల్ టీవీ ఛానల్ నూతన క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన 99 టీవీ ఛానల్ ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రసారం చేస్తూ విశ్వసనీయతను నిలబెట్టుకుంటోందని ప్రశంసించారు. సమాజ సేవ, ప్రజాహితం దిశగా మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, 99 టీవీ మరింత ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అవిరే మోహన్ రావు, మాజీ సర్పంచ్ బానోత్ తుకారం, వార్డు సభ్యులుమహిళా నాయకురాలు శోభ, వీరయ్య దైదభద్రయ్య ,వీరయ్య దామోదర్, సతీష్, డోర్నకల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకి ప్రేమ, సంతోషాన్ని అందించడమే నిజమైన పండుగ

### డాక్టర్ అనితా రెడ్డి



హన్మకొండ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు: అనాథ పిల్లలకి ప్రేమ, సంతోషాన్ని అందించడమే నిజమైన పండుగ అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.బాలసముద్రంలోని బాలికల ఆనంద నిలయం పిల్లలకు సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి, పండుగ సందర్భంగా స్వీట్లు, స్నాక్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనురాగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముగ్గులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముగ్గులు సృజనాత్మకతని వెలికి తీస్తాయని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.పిల్లలు ముగ్గులను ఎంతో అందంగా తీర్చిదిద్దారని, పిల్లలకు మన సంస్కృతి, సాంప్రదాయాలు పండుగల యొక్క విశిష్టతలు తెలియజేయాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు చక్కగా నేర్చుకుంటారని అన్నారు.పిల్లలకు చదువు తో పాటు, మంచి నడవడిక, విలువలు సంస్కృతి సంప్రదాయాలు నేర్పించడం అభినందించదగిన విషయం అన్నారు.అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచి, పిల్లలతో గడిపారు, పిల్లలు వేసిన ముగ్గులు తరువాత వేసిన డాన్స్ లు అలరించాయి తల్లిదండ్రులు లేని ఈ పిల్లల మధ్య సంక్రాంతి సంబరాలు నిర్వహించడం వారికి తోడుగా మేము ఉన్నామని తెలియచేయడానికని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద నిలయం సూపరింటెండెంట్ సరిత, సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# స్మశాన సుందరీకరణ పనులు కలగానే మిగిలేనా?

### ఐ చస్తే పూడ్చడానికి, కాల్చడానికి స్థలం లేదు నడవాలంటే రోడ్డు లేదు నిజాం చెరువు ట్యాంక్ బండ్ కలగానే మిగిలేనా ?

మహబూబాబాద్, జనవరి 10: తరంగాలు

జీవించి ఉన్నప్పుడు ప్రజలు చెల్లించే పన్నులు ప్రభుత్వానికి కావాలి కానీ మరణించిన ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం ఉండే విధంగా పూడ్చడానికి కాల్చడానికి కిలోమీటర్ల దూరం చూసినా స్థలం కూడా ఉండని దుస్థితి మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.మహబూబాబాద్ పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఉన్న నిజాం చెరువు (నీలం చెరువు) శిఖం భూములలో తరతరాల నుండి వస్తున్న స్మశాన వాటిక మరియు ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించిన నిజాం చెరువు ప్రక్కన నుండి బస్టాండ్ రైల్వే గేట్ కలిపే నెక్లెస్ రోడ్డు హైకోర్టు వెడల్పు తగ్గిస్తూ రిజిస్ట్రేషన్ భూములు కలిగిన వారికి ఇచ్చిన తీర్పు తో నెక్లెస్ రోడ్డు నిర్మాణం జరిగి సంవత్సరములు గడుస్తున్నా ప్రజలు వినియోగించుకోకుండా కొందరు భూ కబ్జాదారులు రెవిన్యూ రిజిస్ట్రేషన్ సంబంధిత అధికారులను తైలాలతో మచ్చిక చేసుకుని సుమారుగా 100 సంవత్సరం ల నుండి ఆస్తులు కనిపించే విధముగా నకిలీ పత్రాలు సృష్టించి నిజాం చెరువు రెండు భాగాలను వేరు చేసే విధముగా ప్రయాణించే నక్లెస్ రోడ్డు రాకపోకలను నిలిపివేసి తరతరాల నుండి స్మశాన వాటిక వినియోగంలో ఉన్న నిజాం చెరువు లోతట్టు ప్రాంతాన్ని కొందరు కబ్జాదారులు ప్లాట్స్ గా మార్చి అమ్మకం అమ్మడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లా మొత్తం ఇదే






పరిస్థితి, పట్టణంలో ప్రజలందరికీ అందుబాటు దూరంలో ఉన్న నిజాం చెరువు స్మశాన వాటిక, స్థానిక ప్రజలు అన్ని కుల మతస్తులు వినియోగించుకునే స్మశాన వాటికను పునరుద్ధరించి స్మశాన వాటిక సుందరీ కరణ పనులలో భాగంగా వేచి ఉండేందుకు షెడ్లు, దినకర్మలకు గదులు, నిద్రించే స్థలాలు, నీటి సరఫరా గదులు, విద్యుత్, భద్రత సిబ్బంది, ఎలక్ట్రానికల్ దహన కేంద్రం అమర్చి ప్రజలందరికీ స్మశాన వాటిక వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలందరూ అధికారులందరికీ విజ్ఞప్తిని తెలియపరుస్తూ, గతంలో నుండి ప్రభుత్వాలు స్మశాన వాటికల సుందరి కరుణ పనులకు కేటాయించి విడుదల చేసిన నిధులు స్థానిక అధికారులు కాసులకు కక్కుతులు పడుతూ వాటిని దుర్వినియోగపరిచారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తూ జిల్లా అధికార యంత్రాంగం ఆ యొక్క నిధుల జాబితా పున పరిశీలన చేసి స్మశాన వాటికల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరుతూ, పుట్టినటువంటి ప్రతి ప్రాణి మరణించక తప్పదు కనుక దృష్టిలో ఉంచుకొని, స్మశాన వాటిక లకు పూర్తి సహకారం అందించాలని కోరుతున్న ప్రజలు ?

## కొత్తపెల్లి నూతన పాలక వర్గానికి ఘన సన్మానం



వర్ధన్నపేట,జనవరి 10,తరంగాలు: వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి మహిళా సంఘ నాయకురాలు సి.సి. అనిత ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సి.సి. అనిత మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం వివిధ సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా మహిళా సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని గుర్తు చేశారు.కొత్తపెల్లి గ్రామ ప్రజల విశ్వాసంతో గెలుపొందిన గ్రామ పరిపాలన ప్రతినిధులు ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ముఖ్యంగా మహిళా సంఘాలకు సంబంధించిన సమస్యలకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కౌడగాని సునీత--రాజేష్ ఖన్నా సహా పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏ రామాదేవి, సరిత, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు- ఇల్లంద కాకతీయ స్కూల్ లో ఆట్టహాసంగా ప్రారంభమైన కరాటే పోటీలు - రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 10,తరంగాలు :కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసంఅబశ్రీశ్రీ పెంపొందుతాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో ఇంటర్ లెవల్ 3 వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను చాలా అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గొడిశాల రామ్ సాయి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.కరాటేలో శిక్షణ పొందడం వల్ల






ధ్యానం, యోగ, ప్రాణాయామం వంటి అంశాల్లో ప్రభావితమై సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.అలాగే పిల్లలకు ఉద్యోగాల్లో క్రీడా కోటలో రిజర్వేషన్ లభిస్తుందని తెలిపారు.విద్యార్థి దశనుంచే చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే విద్యార్థులు మానసిక, శారీరకద్రఢత్వాన్ని పెంచుతుందని విద్యార్థులు అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామపుర ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ



హైదరాబాద్, జనవరి 10,తరంగాలు :హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణ లోని దేవాల యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎం రామచంద్ర రావు తో పాటు డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లా డుతూ సుప్రసిద్ధ సోమ నాథ ఆలయం పై 1025 జనవరిలో గజినీ మహమ్మద్ దాడి చేసి 2026 నాటికి 1000 పూర్తి కాగా.. 1951 లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జనవరి 11వ తేదీన సోమనాథ క్షేత్రంలో సహస్ర సంకల్పయాత్రను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ సోమనాథ్ స్వాభిమాన్ సర్వ్ పేరుతో కార్యక్రమాలు నిర్వహించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, మాజీ శాసనసభ్యులు మర్రి శశిధర్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికెళ్తున్నారా.....! జర ఇల్లు భద్రం...!

- సంక్రాంతి--మేడారం జాతర నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు
- చోరీల నివారణపై కరపత్రాలు విడుదల చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

వరంగల్ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు:

సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు, అలాగే మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరకు తరలివెళ్లే వారి ఇళ్లలో చోరీలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా చోరీల నివారణపై సీసీఎస్ పోలీసులు రూపొందించిన అవగాహన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. పండుగలు, జాతరల సమయంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారి సంఖ్య పెరుగుతుండటంతో దొంగతనాలకు అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పలు ముఖ్య సూచనలు చేశారు. సెలవుల్లో బయటికి వెళ్లేటప్పుడు భద్రతా అలారాలు, కదలికలను గుర్తించే పరికరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని, ఇళ్లకు కేంద్రీయ తాళం వ్యవస్థ లేదా డిజిటల్ తాళం అమర్చుకోవాలని సూచించారు. బీరువా తాళాలను ఇంట్లో దాచకుండా వెంట తీసుకెళ్లాలని, తాళం వేసి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు వంటి వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని లేదా వెంట తీసుకెళ్లాలని, పక్కింటి వారికి లేదా తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని సూచించారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే నిలిపివేయాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా గొలుసులతో తాళం వేయాలని చెప్పారు. ఇంటి ముందు గేటుకు తాళం వేయకుండా, ఇంట్లో ఎవరో ఉన్నట్టు కనిపించేలా ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని సూచించారు.ఇళ్ల



భద్రత కోసం నిల్వ సామర్థ్యం ఉన్న రక్షణ కెమెరాలు అమర్చుకోవాలని, ఆన్‌లైన్ ద్వారా మొబైల్‌లో ఇంటి పరిసరాలను పర్యవేక్షించవచ్చని వివరించారు. సోషల్ మీడియాలో తమ ప్రయాణ వివరాలు, లొకేషన్ అప్డేట్లు పెట్టకూడదని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీలు సదయ్య, మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మించాలి

**మూడవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు**

**మద్దతు, సంఘీభావం తెలిపిన జ్యోతీబావు పూలే సంఘం**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : జీఓ 445, 2025 జూన్ నాటి టెండర్ ప్రకారం వర్ధన్నపేటలో పాత ఆస్పత్రి స్థలంలోనే 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలనే డిమాండ్ తో వర్ధన్నపేట సాధనా సమితి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజు కొనసాగాయి. ఈ దీక్షలకు జ్యోతీబావు పూలే సంఘం మద్దతు, సంఘీభావం తెలిపింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు మార్చుకుంటూ పోతారా అని సంఘం సభ్యులు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే స్వయంగా 2025 జూన్ 11న వర్ధన్నపేటలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి టెండర్ నోటీసు జారీ చేసిందని గుర్తు చేసిన సంఘం సభ్యులు, కనీసం ఆ టెండర్ ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్షలను గౌరవించి పాత ఆస్పత్రి స్థలంలోనే 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, వర్ధన్నపేటలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి స్థల సేకరణ పూర్తైందంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని వర్ధన్నపేట సాధనా సమితి ఖండించింది. స్థల సేకరణ పూర్తైనట్లుగా ఎమ్మెల్యే నాగరాజు అధికారికంగా ఎక్కడా ప్రకటించ లేదని, కనీసం ప్రధాన పత్రికల్లో ఎక్కడా వార్త రాలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండి పడ్డారు.

## మణికొండలో ముగ్గుల పోటీలు

హైదరాబాద్, : మణికొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివా రం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మణికొండ మహిళా అధ్యక్షురాలు పటోళ్ల రూపారెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. మహిళలలోని కళాత్మక ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారుఈ ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్య లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులతో ఆకట్టుకున్నారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.2వేల నగదు బహుమతులను ప్రక టించారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు


హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కార్మికుల హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు కార్మిక హక్కుల సాధన కోసం నిర్వహించనున్న జిల్లా స్థాయి సదస్సు సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు వ్యతిరేకంగా 4 నూతన చట్టాలను తీసుకొచ్చి కార్మిక, ఉద్యోగులకు కనీస హక్కులు లేకుండా కాలరాసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఉద్యోగ, కార్మికులు ఎంత వ్యతిరేకించినా... కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేయడం కార్మిక సంక్షేమ వ్యతిరేక చర్య అని విమర్శించారు.పెట్టుబడిదారులు, సంపన్నుల కోసం పేదల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం, రైతులను, కార్మికులను నూతన చట్టాల పేరుతో మోసం చేయాలని ప్రయత్నిస్తోందని వివరించారుకేంద్రం నూతనంగా తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల కారణంగా కార్మికులు కనీసం వేతనం, సెలవులు, నిరసన చేసే హక్కులను సైతం కోల్పోతున్నారని తెలిపారుకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెస్తే రైతులు ఉద్యమానికి తలవంచిన కేంద్రం వాటిని వెనక్కి తీసుకోవడం జరిగిందని, ఆ రైతుల ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు.4 నూతన కార్మిక చట్టాల రద్దు కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కేసీఆర్,





కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్మికుల కోసం సదస్సును నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.కేంద్రానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉద్యోగుల, కార్మికుల పొట్టకొడుతోందని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫిట్స్ సైతం చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారుకాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టి వారు ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తోందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగ, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా స్థాయి సదస్సు....జనవరి 11 ఆదివారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.సదస్సుకు మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, నగరంలోని అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు పాల్గొననున్నట్లు వివరించారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు నాయిని రవి, ఎంజాల మల్లేశం, కార్మిక సంఘాల ప్రతినిధులు బొట్ల భిక్షపతి, నారాయణ గిరి, పాలడుగుల శివకుమార్, తేలు సారంగపాణి, తాళ్ల చేరాలు, సదానందం, రఘుపతి రెడ్డి, సాయి, వెంకటేశ్వర్లు, విజయ్, సిద్ధిఖ్, రాజు, ఇసంపెల్లి సంజీవ్, రవీందర్ రెడ్డి, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం



చెన్నారావుపేట జనవరి 10 తరంగాలు

వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు. విద్యుత్ బిల్లు డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించి గ్రామంలో ప్రజల నుండి వచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. గ్రామంలో విద్యుత్ తీగలకు తగిలి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.ఈ సందర్భంగా ఏఈ సంపత్ మాట్లాడుతూ: ఎలాంటి విద్యుత్ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని, విద్యుత్ మరమ్మత్తు పనులు విద్యుత్ శాఖ అధికారులకు తెలవకుండా తమ సొంతంగా ఎలాంటి పనులు చేయకూడదని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ను అందిస్తామని తెలిపారు. సర్పంచ్ మైదం రాకేష్ మాట్లాడుతూ: విద్యుత్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా బాట కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, గ్రామస్తులు మరి ముఖ్యంగా రైతులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీధర్, ఎస్ ఎల్ ఐ కొమ్మలు, లైన్ ఇన్స్పెక్టర్ వెంకన్న, లైన్మెన్ రామచందర్, ఏఎల్ఎం మహేష్, శ్రీనివాస్, శీలం రాజు, బుచ్చిబాబు, ఉప సర్పంచ్ నరసింహారావులు, వార్డు మెంబర్ రాజు, శ్రీకాంత్, ఆవుల రాములు, శేఖర్, లింగమూర్తి, దేవేందర్, శ్రీను, రవి, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల పేద ప్రజలకు ఎలాంటి నష్టం లేదు

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 10,తరంగాలు:ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల పేద ప్రజలకు ఎలాంటి నష్టం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్చి మరింత పారదర్శకంగా పేద ప్రజలకు ఆర్థికంగా మానసికంగా బలోపేతంగా ఉండడానికి పథకంలోని లోసుగులను మార్చి నిజమైన నిరుపేదలకు మరియు రైతులకు లబ్ధి చేరే విధంగా పథకాన్ని అమలు చేసే విధంగా పథకం పేరును వికసిత్ భారత్ 2047జి రామ్ జి అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం చట్టంలో మార్పులు తీసుకురావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు కు ఏమి ఇబ్బంది కలుగుతుందో ఆలోచించుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి శనివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వర్తించడానికి లబ్ధిదారులకు న్యాయం చేయకురే విధంగా పని గంటలను మరియు పని దినాలను పెంచుతూ రోజువారి వేతనాన్ని కూడా పెంచుతూ చట్టం తీసుకురావడం వల్ల గ్రామీణ



ప్రాంతంలోని వ్యవసాయ ఆధార కుటుంబాలకు మరియు కూలీలకు నిజమైన లబ్ధి చేకూరుతుంది అని ఆయన అన్నారు. పథకంలోని లోటుపాట్లను సరిదిద్దుతూ లబ్ధిదారులకు నేరుగా లబ్ధి చేకూరే విధంగా పని చేసిన వారికే వేతనం చెల్లించే విధంగా పథకంలో మార్పు తీసుకురావడం జరిగిందని వ్యవసాయ పనుల సమయంలో కూలీల కొరత ఏర్పడకుండా రైతులకు ఇబ్బంది లేకుండా చేయడం కోసం చట్టంలో మార్పు తీసుకురావడం జరిగిందని దీనివల్ల రైతాంగానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ లాగా వారంటీ లేని గ్యారెంటీ పథకాలను చేస్తామని చెప్పి ప్రజలకు అన్యాయం చేసే ప్రభుత్వం మా ప్రభుత్వం కాదని ప్రజలకు అవసరమైన విధంగా పనిచేయడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ ధ్యేయమని భారతదేశ ప్రజలను ఆర్థికంగా పటిష్టపరిచి ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పై బురద జల్లడం ఎమ్మెల్యే కు మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమంజసం కాదని పేర్కొన్నారు.

## అక్కల్ చెడ గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

.గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్...



చెన్నారావుపేట జనవరి 10 తరంగాలు

పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అన్నారు..చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలోని కట్టయ్య పెల్లి లో శనివారం సీసీ రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను పేరుకు పోయిన చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలగించి నీరు నిల్వ ఉండకుండా సీసీ రోడ్డుకు ఇరువైపులా కాలువ తీయించడం జరిగింది..ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని వారు అన్నారు.. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి 3 రోజులకు ఒక సారి జిపి ట్రాక్టర్ ని తీసుకొచ్చి చెత్తను సేకరిస్తారని సిబ్బందికి సహకరించాలని అన్నారు..త్వరలోనే కట్టాయ పెల్లి లో అభి వృద్ధి పనులను ఎమ్మెల్యే దొంతి ఆశీస్సులతోప్రారంభిస్తామని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కక్కేర్ల రజిత శ్రీను సీనియర్ నాయకుడు గంట వీరన్న వార్డు సభ్యులు కోరె మల్లయ్య కోరె ప్రమీల సిబ్బంది మేడి ఎల్లగౌడ్ బోనగిరి కొమ్మాలు గుగులోత్ బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

## చిన్నపిల్లల కిడ్నాప్ ముఠా అరెస్ట్

- **వరంగల్‌లో సంచలనం సృష్టించిన కేసు ఛేదన**
- **ఐదు నెలల బాబు సహా ఐదుగురు పిల్లల రక్షణ**
- **కాజీపేట--టాస్క్ ఫోర్స్ సంయుక్త ఆపరేషన్**

వరంగల్ ప్రతినిధి, జనవరి 10, తరంగాలు:

వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న ముఠాను కాజీపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ కేసులో కొడుపాక నరేష్ (42), వెల్పుల యాదగిరి (32) అనే ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు పెద్దపల్లి జిల్లా వాసులుగా గుర్తించారు. నేరానికి ఉపయోగించిన ఆధారాలను స్వాధీనం చేసుకుని, విచారణ కొనసాగిస్తున్నారు.ఈ అరెస్టులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత ఏడాది డిసెంబర్ 28న తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడు, ఐదు నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన ఘటనలో ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశామని తెలిపారు.దర్యాప్తులో భాగంగా కాజీపేట, టాస్క్ ఫోర్స్ బృందాలు ఆధారాలను సేకరించాయి. శనివారం ఉదయం అద్దె కారులో మరోసారి చిన్నపిల్లలను కిడ్నాప్ చేయాలనే ఉద్దేశంతో కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో నిందితులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో వీరు డిసెంబర్ 28న మల్లన్నను కిడ్నాప్ చేసినదానితో పాటు గతంలో మరో నాలుగు కిడ్నాప్లకు పాల్పడ్డారని ఒప్పుకున్నట్లు చెప్పారు. పిల్లలు కలగలేని దంపతులకు అనాధాశ్రమాల నుంచి తీసుకొచ్చిన



పిల్లలని నమ్మబలికి డబ్బులకు అమ్మినట్లు వెల్లడించారు.

నిందితుల ఒప్పుకోల ఆధారంగా కాజీపేటలో అపహరణకు గురైన ఐదు నెలల మల్లన్నతో పాటు, గతంలో కిడ్నాప్ చేసిన మరో నలుగురు పిల్లలను పోలీసులు రక్షించారు. చట్టబద్ధ ఆధారాలు లేకుండా పిల్లలను కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, కాజీపేట పోలీస్ అధికారులను కమిషనర్ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, ఏసీపీలు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలోముందస్తు సంక్రాంతి ముగ్గుల సంబరాలు

చెన్నారావుపేట జనవరి 10 తరంగాలు చెన్నారావుపేట మండలం శనివారం పాపయ్యపేటలోని "నాయక్ పోడు కాలని లో



గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో "రంగవల్లి పోటీలు, మరియు ముందస్తు సం క్రాంతి సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు . బొమ్మెర. సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర.సతీష్ మాట్లాడుతూ. తెలంగాణలోని మన పండుగలు, మన సంస్కృతికి ఎంతో ప్రత్యేకత ఉంది అని ,వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది అని వివరించడం జరిగింది.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు భూమి పూజ

## ఎంఎల్ఎ, శ్రీహరి, ఎంపీ కావ్య, కలెక్టర్ షేక్ రిజవాన్ భాషా



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి10,(తరంగాలు): మండలంలోని కొనాయిచలం గ్రామ సమీపంలో నిర్మించబోతున యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, తెలంగాణ ఈడబ్ల్యుఐడీసి ఎండీ గణపతి రెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూనియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యార్థులకు తోడ్పడే ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా, గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు 200 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ స్థాయిని మించే విధంగా మన విద్యా సంస్థలు బ్రహ్మాండంగా ఉండబోతున్నాయని, పిల్లలకు, ఉపాధ్యాయులకు కావలసిన అన్ని వసతులతో పాఠశాలను నిర్మాణం చేసుకోబోతున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ల్యాబ్ లతో పాటు అన్ని రకాల వసతులు ఉంటాయని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 18నెలలలో పూర్తి చేసే విధంగా నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. 2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందించే విధంగా నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. ఈ భవనంలో నాలుగు గురుకులాలు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పాఠశాలలు ఒకే చోట ఉండబోతున్నాయని తెలిపారు. నేను ఆడపిల్లల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని కావున ఇక్కడ మనం ప్రారంభించుకునే ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను




ఆడపిల్లలకే కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని ఎండీ ని కోరారు. నేను గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా పనిచేశానని తెలిపారు. విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణలో ఎక్కువ గురుకుల పాఠశాలలను నేను మంత్రిగా ఉన్న సమయంలోనే మంజూరు చేయడం నాకు గర్వాంగా ఉందని అన్నారు. ఒకవైపు పేద పిల్లలందరికీ ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలని ఆలోచన చేసి గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1650 నుంచి 1700 గురుకుల పాఠశాల రావడం అంటే ఇదొక రికార్డు అని చెప్పారు. ఈ 1700 గురుకుల పాఠశాలలో దాదాపు పది లక్షల మంది పేద బిడ్డలు నాణ్యమైన విద్యను అందుకుంటున్నారని తెలిపారు. ఈ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలే కార్పొరేట్ స్కూల్లలో చదువుతున్న పిల్లలతో పోటీపడి అనేక మంది పోటీ పరీక్షలలో వాళ్ళ సత్తా చాటి బ్రహ్మాండమైన ఉద్యోగాలను సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఏ సమస్యనైనా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలంటే విద్య అనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఈసారి జనగామ జిల్లా పదో తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావాలని, ఆ దిశగా మేమందరం కూడా కలెక్టర్ కి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నియోజకవర్గ అభివృద్ధికి నిజాయితీగా పనిచేస్తున్నానని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ఎక్కడ కూడా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా జాగ్రత్త పడుతూ ఆ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 1400 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చానని అన్నారు. అన్ని పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాలలో అన్ని పనులను పూర్తి చేసి ప్రజల ముందుకు తీసుకువస్తానని హామీ ఇచ్చారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూవిద్యే సమాజాన్ని మార్చే శక్తి అని, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భావనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల ద్వారా ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రీడా సౌకర్యాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు రాష్ట్ర విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తాయని, రాబోయే తరాలకు ఇది వెలుగుల బాటగా మారుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు కడియం శ్రీహరి పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, దానికంటే ఎక్కువగానే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన కేవలం ఏడాదిన్నర కాలంలోనే 1400 కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం విద్య, వైద్య రంగాలకు కేరాఫ్గా నిలుస్తోందని ఎంపీ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యుల్లాంటివారని భావిస్తూ పనిచేస్తున్నానని తెలిపారు. రెండు నియోజకవర్గాలకు కేటాయించాల్సిన తన ఎంపీ నిధులను కూడా ఎక్కువగా స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికే వినియోగిస్తున్నానని స్పష్టంగా చెప్పారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని సర్పంచులు గ్రామాల సమస్యలతో తన వద్దకు వస్తున్నారని, అలాగే స్టేషన్ ఘనపూర్ ప్రజలకు కూడా ఇప్పుడైనా రావచ్చు అన్నారు.గత నాయకులు బకాసురుల్లా ప్రజా ధనాన్ని తిని పడుకున్నారే తప్ప, నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. వాళ్లు ఉన్నా లేకపోయినా ప్రజలకు ఉపయోగం లేదని ప్రజలే తేల్చేశారు అని అన్నారు. అబద్ధాలు, మాయమాటలతో మళ్లీ ప్రజల ముందుకు రావాలని చూసిన వారికి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా అదే



తీర్పు చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాలని కోరారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్లో పద్మావతి ఎక్స్ప్రెస్ నిలుపుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు.అనంతరంకలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇన్నిటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలవబోతుందని తెలిపారు. జనగామ జిల్లాలో మొట్ట మొదటగా ఇంటిగ్రెటెడ్ పాఠశాల మంజూరు కావడం ఎమ్మెల్యే కడియం శ్రీహరి తోనే సాధ్యం అయిందని అన్నారు. పేద కుటుంబాలను చెందిన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలు ఒకే చోట చదువుకునే అవకాశం ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలతో కలగనుందని వెల్లడించారు. అత్యాధునిక సదుపాయాలు, అన్ని రకాల వసతులతో యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాల ఉండబోతుందని తెలిపారు. పిల్లల చదువుతో పాటు ఈ పాఠశాల ఏర్పాటు తో ఈ ప్రాంతం గణనీయంగా అభివృద్ధి చెందనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, ఆర్డీవో వెంకన్న, ఈడబ్ల్యుఐడీసి, విద్యా శాఖ అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం,ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 10 తరంగాలు : తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్(టి హెచ్ డబ్ల్యు ఓ ఎస్) ఫోరం, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ ఎస్సీ బాలుర కాంప్లెక్స్ హాస్టల్స్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలకు టీఎస్జీవోస్ నాయకులు, మహిళా వసతి గృహ సంక్షేమ అధికారిణిలు మరియు వారి తరఫున ఒక విద్యార్థి, ఒక వర్కర్ చొప్పున పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీఎస్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సంప్రదాయ కళలను ప్రోత్సహించడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, మహిళల సృజనాత్మకతకు ఇవి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.మహిళ వసతి గృహ సంక్షేమ అధికారులకు ముగ్గులు పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చాలా మంచిగా ముగ్గులు వేశారని, ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం బాధ్యులకు మరియు హాజరైన ఉద్యోగులకు, విద్యార్థినీలకు శు




భాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బాలికల కళాశాల వసతిగృహం నేలకొండపల్లి, రెండవ బహుమతి బాలికల హాస్టల్ (ఏ) ఖమ్మం, మూడవ బహుమతి బిసి బాలికల కళాశాల వసతి గృహం (పాలేరు) ఖమ్మం కి వచ్చాయి.ఈ సందర్భంగా టీఎస్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ ప్రతి టీం కి 100 రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ



కార్యక్రమంలో టీఎస్జీవోస్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, రాధికా రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ మృదుల, టీఎస్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, ఫోరం జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, , వసతి గృహ సంక్షేమ అధికారులు ఎం.కోమలి, సిహెచ్ నాగమణి, పి.మాధురి, సరస్వతి, అస్రపునిషా బేగం, సునీత, వరలక్ష్మి, వినోద, పూలన్ దేవి, అనీఫూన్, శ్రీలత, శివ, స్టాలిన్, కరుణాకర్,నరేష్, శ్రీనుబాబు, నాలుగో తరగతి సిబ్బంది అంజమ్మ, తిరుపతిరావు, అజారుద్దీన్, నరేష్, వెంకన్న, పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





పాలేరు ఆర్సీ,10 జనవరి ( తరంగాలు) : కూసుమంచి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ను గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండా కృష్ణవేణి ,మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ గుండా స్రవంతి, ఐదవ వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు.మండల కేంద్రంలో బిజెపి జిల్లా నాయకులు, వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఏవో వాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ ముగ్గుల పోటీలకి ఆమె న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ మహిళలు,యువతులు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయన్నారు. పోటీలో పాల్గొని రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులను స్థానిక సర్పంచ్ కృష్ణవేణి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రం అధ్యాపకురాలు డాక్టర్.గుండా స్రవంతితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రామడుగు వాణి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రంగవల్లులను అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు.తుదపరి మొదటి,ద్వితీయ,తృతీయ విజేతలను ఎంపిక చేశారు.అనంతరం విజేతలు మొదటి బహుమతి ఎలగందుల నజీమ, ద్వితీయ బహుమతి కంది నాగమణి,తృతీయ బహుమతి సంద్ర పుష్పలతకి ఆమె బహుమతులు అందజేశారు.అదే విధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ గుండా ఉపేందర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వార్డు సభ్యులు మంద నవ్య,బిజెపి నాయకు మంద చంద్రశేఖర్, అడపా శ

## ఉప్పరపల్లి ఎమాద్రి
## కుంట చెరువుకు పొంచి ఉన్న ముప్పు



చెన్నారావుపేట జనవరి 10 తరంగాలు ఉప్పరపల్లి గ్రామ ఎమాద్రి కుంట చెరువు కట్ట ఇప్పుడు ఒక 'టైమ్ బాంబు'లా మారింది! లిఫ్ట్ పక్కనే ఉన్న ఈత చెట్టు వద్ద పడ్డ భారీ బుంగ కట్ట పునాదులను కదిలిస్తోంది. బుంగ గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తూ మట్టిని కరిగించేస్తుంటే, మరోవైపు కెనాల్ నీరు వచ్చి చేరుతుండటంతో చెరువు నిండు కుండలా మారుతోంది. నీటి మట్టం పెరిగితే ప్రవాహ వేగానికి కట్ట తెగిపోవడం ఖాయమని, అదే జరిగితే భారీ నష్టం జరుగుతుందని పలువురు గ్రామస్తులు రైతులు పేర్కొంటున్నారు.ఈ ప్రమాదం గురించి స్థానిక సర్పంచ్కు, ఇరిగేషన్ ఏఈ కి మొరపెట్టుకున్నా.. వారిలో కనీస స్పందన లేకపోవడం గమనార్హం. "కట్ట తెగి పరిసర ప్రాంతాలు మునిగిపోయాక వస్తారా?" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల అన్నదాతల కష్టం, వారి భవిష్యత్తు అంధకారమయ్యేలా కనిపిస్తోంది.

తక్షణం మేల్కోకపోతే విధ్వంసమే!

ప్రమాదం ముంచుకొస్తున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే భారీ నష్టం తప్పదని ఉప్పరపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు





కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జనవరి.10, తరంగాలు:కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ మరియు మహమూద్ పట్నంలోని రెసిడెన్షియల్ క్యాంపస్ లలో శనివారం సంక్రాంతి పర్వదినం ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన మరింత పెరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగను భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజులుగా ఏ విధంగా జరుపుకుంటారో విద్యార్థులకు సవివరంగా వివరించారు.సంక్రాంతి వేడుకలలో భాగంగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు వెలిగించడం, పాలు పొంగించడం, చిన్నారులకు భోగి పళ్ళు పోయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి పర్వదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు

తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 11-1-2026

# టాలెంట్ ఎవరి సొత్తు కాదు

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు -కాకా వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయం-కాకా వెంకటస్వామి మెమోరియల్ -టీ--20 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న-మంత్రి వివేక్, ఎమ్మెల్సీ సారయ్య,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

జనగామ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : టాలెంట్ ఎవరి సొత్తు కాదని, యువతలో, క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో కాకా వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ తరహా క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.జనగాం జిల్లా చిల్పూర్ మండల పరిధిలో కాకా





వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీ--20 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తాను పోలీస్ అధికారిగా పనిచేసిన సమయంలో ట్రాన్స్‌ఫర్ సందర్భంలో కాకా వెంకటస్వామిని కలిసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు.వరంగల్ అంటేనే క్రీడాకారుల హబ్ అని, క్రీడారంగ బలోపేతానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఓరుగల్లు నగరంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి జిల్లాకు క్రికెట్ స్టేడియం కేటాయించారని, త్వరలోనే క్రికెట్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపడతామని వెల్లడించారు. అలాగే, ఓరుగల్లు నగరంలో రాష్ట్రంలోనే నాలుగవ స్పోర్ట్స్ స్కూల్ మంజూరై ప్రారంభమైందని తెలిపారు..స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మైదానాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణిస్తూ ఓరుగల్లు జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని యువతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ,కాంగ్రెస్ నాయకులు మరుపట్ల సాయి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కి ఘన సన్మానం

వరంగల్ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : నూతన జిల్లా అధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ అయూబ్ ని డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పరిచయం చేసుకొని, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి సుందరయ్యనగర్ గ్రామంలో ఇటీవల ఏర్పాటు





చేసిన మహిళా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా, సుందరయ్య నగర్, ఎన్టీఆర్ నగర్, ఎస్సార్ నగర్ పట్టాల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా డివిజన్ మహిళలు ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో సత్కరించారు.ఎస్సార్ నగర్ గ్రామం నుంచి బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి పలువురు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు అయూబ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన -- సారయ్య, ప్రజాప్రతినిధులు, డివిజన్ సీనియర్ నాయకులు, గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వీక్యురా రీస్కల్ప్ట్ ప్రారంభించిన డింపుల్ హయాతి



హైదరాబాద్: టాలీవుడ్ హీరోయిన్ డింపుల్ హయాతి కూకట్‌పల్లిలో సందడి చేసింది. తన కొత్త మూవీ రిలీజ్ లో బిజీగా ఉంటూనే కూకట్‌పల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన వీక్యురా రీస్కల్ప్ట్ ను ప్రారంభింటింది. బ్యూటీ , స్కిన్ కేర్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వీకేర్ సాధారణ సౌందర్య చికిత్సలకు మించి ముందుకు సాగడానికి, శరీర పరివర్తనకు నిర్మాణాత్మక, సైన్స్-ఆధారిత విధానాన్ని అందించడానికి దీనిని తీసుకొచ్చింది. చెన్నైలో విజయవంతంగా ప్రారంభించిన తర్వాత, హైదరాబాద్ మార్కెట్‌లోకి ఈ బ్రాండ్ కార్యకలాపాలను విస్తరించింది. దీనిలో భాగంగా అధునాతన, ఎఫ్డిఎ-ఆమోదించిన బాడీ కాంటౌరింగ్ మరియు వెల్నెస్ టెక్నాలజీలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా అంతర్గత కొవ్వు, కణాల ఆరోగ్యంపై కచ్చితమైన సమాచారాన్ని అందించే వైద్య ప్రమాణాల బాడీ కంపోజిషన్ ఎనలైజర్ ను తీసుకొచ్చారు. బాడీలో అనవసర కొవ్వు తగ్గింపు , శరీర ఆకృతి కోసం శస్త్రచికిత్స అవసరం లేని సాంకేతికతలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ గౌతమ్ తెలిపారు. తాము కేవలం స్కిన్ క్లినిక్ ను మాత్రమే ఏర్పాటు చేయలేదని, అత్యుత్తమ ప్రమాణాలతో అద్భుతమైన చికిత్సలు అందించే కేంద్రంగా దీనిని స్థాపించినట్టు వీక్యురా రీస్కల్ప్ట్ డైరెక్టర్ ఇ. కరోలిన్ ప్రభా రెడ్డి చెప్పారు.

## మహిళా ఐఏఎస్‌లకు మీడియా బలిపీఠం!

హైదరాబాద్,జనవరి 10,తరంగాలు: తెలంగాణ రాజకీయాల్లో వేడిపెరుగుతున్న కొద్దీ, మహిళా ఐఏఎస్ అధికారులు అనవసర వివాదాల్లో చిక్కుకుంటున్న పరిస్థితి ఆందోళన కనిస్తున్నది. రాజకీయ క్రీడలో మహిళా ఐఏఎస్‌లు బలి పీఠమెక్కుతున్నారు. ముఖ్యంగా పలు అంశాల్లో మహిళా ఐఏఎస్‌లు వ్యక్తిత్వ హననానికి గురవుతున్నారు. ప్రభుత్వ విధానాలపై రాజకీయ విమర్శలు చేయాల్సిన చోట, కొందరు రాజకీయ శక్తులు, మీడియా వర్గాలు మహిళా ఐఏఎస్ అధికారులను ముందుకునెట్టుతూ విమర్శలు గుప్పించడం వివాదాస్పదంగా మారిందికొన్ని మీడియా వేదికల్లో.. తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారులను ఉద్దేశించి, వారికి మంత్రులతో సంబంధాలున్నాయంటూ ప్రచారం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. పాలనా నిర్ణయాలు, అధికారిక బాధ్యతలను పక్కనపెట్టి, మహిళా అధికారుల నిర్ణయాలను మంత్రులతో వ్యక్తిగత సన్నిహిత సంబంధాలకు కట్టబెట్టే ప్రయత్నాలు.. వారి వృత్తిపరమైన ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. తాజా అంశం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నది.ఒక మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారినికి మధ్య సంబంధాన్ని అంటగట్టడం, మరొక మంత్రికి అధికారులను వేధిస్తున్నారనే వార్తలు.. ఆయా మీడియాల్లో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. దీనిలో వాస్తవాలపై చర్చించడం కంటే ఆయా అధికారుణుల వ్యక్తిత్వానికి సంబంధించిన అంశంగా పరిగణించాల్సిన అవసరం ఎంతో ఉంది. ప్రస్తుత ఈ పరిస్థితి.. మహిళా అధికారుల పట్ల కించపరిచే ధోరణి స్పష్టమవుతున్నది. శాసన నిర్ణయాలను అమలుపరిచే పరిపాలనా అధిపతుల స్థాయిలో ఉండే అధికారులపై ఈ రకమైన ఆరోపణలు, వార్తలపై తీవ్రమైన ఆగ్రహం వెల్లువెత్తున్నదిఈ ధోరణి సమాజ పోకడలపై తీవ్ర ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ వివాదంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు.

## ఓసిల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 10,(తరంగాలు): వరంగల్ లో జరుగు ఓసి జేఏసీ సింహ గర్జన కు ఆర్ట్స్ కళాశాల మైదానం కు జఫర్గడ్ మండల నుండి భారీ ఎత్తున తరలి రండి ఓసిల ఐక్యతను చాటండి మన హక్కుల సాధనకై పోరాటం చేయండి పిల్లల భవిష్యత్తును నిలబెట్టండి అంటూ విలేకరుల సమావేశంలో జనగాం జిల్లా మహాసభ జోన్ చైర్మన్ గందే సోమన్న మాట్లాడుతూ రేపు జరిగే మహాసభకు జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 30 బస్సులు కార్లలో జనగాం జిల్లా మండలాల నుంచి సుమారు 2500 మందిని తరలి వెళ్తున్నామని జఫర్గడ్ మండల నుంచి భారీ ఎత్తున వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనగాం జిల్లా జోన్ చైర్మన్ గందే సోమన్న, వాసవి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్,జనగాం జిల్లా యూత్ కార్యదర్శి బజ్జురి సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు అంచూరి యుగేందర్, ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమేశ్వర్, కోశాధికారి ఇమ్మడి అశోక్, నూతన వాసవి క్లబ్ అధ్యక్షులు రేగురి శ్రీనివాస్, సెక్రెటరీ బజ్జురి సుధీర్ ,కార్యదర్శి ఇమ్మడి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ ముజ్హఫియర్‌కు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ



వరంగల్ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు: ఇటీవల కాలుకు గాయమైన సయ్యద్ ముజ్హఫియర్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ కుమారుడు సయ్యద్ ముజ్హఫియర్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో శనివారం ఆయన నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, మహమ్మద్ అయూబ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.



## వనదేవతలను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, డాక్టర్ వన్నాల వెంకట రమణ



వరంగల్ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన ముగించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు శనివారం వన దేవతలను దర్శించుకున్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావుతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారాలమ్మ ల జాతర పనులను పరిశీలించారు. అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఈ సందర్భంగారాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ సమ్మక్క --- సారలమ్మ జాతర భారతదేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరలలో ఒకటి అని అన్నారు. ఇక్కడికి వొచ్చే భక్తులు వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. అలాంటి జాతరను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృధి పనులు నిర్లక్ష్యం వహిస్తూ, జాతర సమీపిస్తున్న సమయంలో కూడా పనులు జాప్యం జరగడం వల్ల జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించే విషయం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీశాసనసభ్యులు మార్తినేని ధర్మ రావు,కొండేటి శ్రీధర్, అరూరి రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తి రెడ్డి కేశవ ఒడ్డి , రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు మంజుల రెడ్డి , జిల్లా నాయకులు గోమకుల నాగరాజు , వెంకటేశ్వర్లు, వెంకట్ రావు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**రాష్ట్రంలో షీ టీమ్స్ పకడ్బందీగా అమలు చేయాలి**

**ఇంతేజారగంజ్ ఎస్ఐ తేజ, అడ్వకేట్ అంకాల భాగ్యలక్ష్మి**

వరంగల్ ప్రతినిధి,ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. శనివారం కృష్ణ కాలనీ మహిళా జూనియర్ కళాశాలలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంతేజార్గం ఎస్సై తేజ, హైకోర్టు న్యాయవాది అంకాల భాగ్యలక్ష్మి హాజరయ్యారు అనంతరం ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కల్పించడంలో మేము ముందున్నామని టీవీలలో సోషల్ మీడియాలో సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారు తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో మాత్రం విఫలమయ్యారని అన్నారు. భారత్ మాతాకీ జై అంటారు కానీ అలాంటి భారత్ మాత పైన దాడి జరుగుతుంటే కనీసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు. దేశ ప్రధాని భేటీ బచావో బేటి పడావో అనే నినాదాలతో దేశం మొత్తం వినబడేలా చెప్తున్నారు కానీ ఒక ఆడపిల్ల గడప దాటి బయటికి వస్తే వారికి రక్షణ కల్పించడం మాత్రం గాలికి వదిలేశారు అని అన్నారు. అదేవిధంగా మహిళలు ఇప్పుడిప్పుడే దేశంలో ఎదుగుతుంటే ఓర్వలేని వాళ్ళు వారిపైన అత్యాచారాలకు పాల్పడడం లైంగికంగా వేధించడం ఇలాంటివి



జరుగుతున్నా కూడా నిమ్మకు నేర్తునట్టుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు.మహిళలకు రక్షణ ఇవ్వకుండా ప్రచారాలకు వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నాయి. యాడ్స్ పేరిట కోట్లాది కోట్లు టీవీలకు ముట్ట చెబుతున్నాయి తప్ప చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడంలో ఏమాత్రం పని చేయడం లేదు అని అన్నారు. సినిమాలు మీడియా యువతపై ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయన్నారు.వీటిని కట్టడి చేయడం లేకపోవడం వలన క్రైం రిపోర్ట్ లు ఎక్కువగా పెరుగుతున్నాయని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా తల్లిదండ్రులు చెప్పినట్టు వినాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, కళాశాల ప్రిన్సిపాల్ శరదృతి,కళాశాల అధ్యాపక బృందం, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు పవన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పండుగలకు ఊరేళ్తున్నారా..! ఈ జాగ్రత్తలు పాటించండి.!!

**సిఐ సత్యనారాయణ ....**

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 10, తరంగాలు:సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని మణుగూరు సబ్ డివిజన్లో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాము. రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశాము. ఈ నేపథ్యంలో కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలి.సంక్రాంతికి ఊరెళ్లే వారికి సూచనలు జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు--పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలి.ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు. వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ ఉపయోగించాలి. సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి. కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గరఉంచుకోవాలి.అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి.ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. నమ్మకమైన వాచ్‌మెన్ సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను



ఏర్పాటుచేసుకోవాలి.అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి. సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి. అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలి. సీఐ తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి - కేటీఆర్

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్**

**మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న -మాజీ ఎంపీ నామ**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 10 తరంగాలు : బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ దిశానిర్దేశం మేరకు వచ్చే మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే ప్రక్రియకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష



నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల పైన కేటీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే లు కందాల ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, చంద్రావతి, హరిప్రియ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ లైబ్రరీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు మంజుల, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న, భద్రకాళి పెళ్లి వేడుక



భీమదేవరపల్లి, జనవరి 10,(తరంగాలు): కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవా ల్లో వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం శనివారం రాత్రి అత్యం త కమనీయంగా జరిగింది. కొత్తకొండ వీరభద్రుడు ఆలయం నుంచి వీరభద్ర స్వామి వారి ని పెళ్లి కొడుకుగా భద్రకాళి అమ్మవారిని పెళ్లికూతురుగా తీర్చిదిద్ది ఆలయంలోని వేద పం డితుల మంత్రోచ్చారణ మధ్య ధ్యాన మండ పం వద్దకు తీసుకువచ్చి పెళ్లి వేడుకలను జరిపించారు.వీరభద్రుడికి భద్రకాళి అమ్మవార్లకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామా ల సునీత, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ లు పట్టు వస్త్రాలు సమర్పించారు. పెళ్లి వేడుకలను ఆలయ అర్చకులు వినయ్ శర్మ కే. రాజయ్య మొగిలిపాలెం రాంబాబు శివకుమా ర్ శర్మ జరిపించారు. వేడుకల్లో మాజీ చైర్మన్లు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆర్ వెంకట్‌రెడ్డి, చిట్టంపల్లి ఐలయ్య, పూస కోయిల ప్రకాష్, పిడిశెట్టి కనుకయ్య పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్ పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



హనుమకొండ టౌన్, జనవరి 9 (విజయక్రాంతి): వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 46వ డివిజన్ మడికొండ కాకతీయ టెక్స్ టైల్ పార్కులో శుక్రవారం టి.జి.ఐ. ఐ.సి కార్పొరేషన్ ద్వారా 11 కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం కాజీపేట మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఏడుగురు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడికొండ కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ప్రాంతం పరిశ్రమల అభివృద్ధికి కీలక కేంద్రంగా మారుతుందని ఇక్కడ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, 11 కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగడం వల్ల పరిశ్రమదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, వర్షాకాలంలో నీటి సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని, టెక్స్ టైల్ రంగం అభివృద్ధి చెందుతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వర్ధన్నపేట నియోజకవర్గ పరిశ్రమల హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారుఅభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడ రజీపడబోమని నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించారు. టెక్స్ టైల్ పార్కులో దశలవారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పూర్తిస్థాయిలో టెక్స్ టైల్ పార్క్‌లో ఉన్న కార్మికుల కోసం అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా భోజన సదుపా యం ఏర్పాటు చేస్తానని అలాగే త్వరలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సమావేశం నిర్వహించి పూర్తిస్థాయిలో అన్ని వస తులు కల్పించి పార్కులో ఇండస్ట్రియల్ నడి చే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షు లు ఊరుగొండ శ్రీరాములు, జోనల్ మేనేజ ర్ స్వామి, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, కాకతీయ టెక్స్ టైల్, వీవర్స్ వెల్ఫేర్ పొదుపు పరపతి పరస్పర సహాయక సహకారం సం ఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్

వరంగల్,జనవరి 10 తరంగాలు : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 10,(తరంగాలు): మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశం ఎండీ యాకుబ్ పాషా అధ్యక్షతనా జరిగినా సమావేశానికి పార్టీ మండల కార్యదర్శి జువారి.రమేష్ పాల్గొని మాట్లాడారు అనంతరం పార్టీ గ్రామ నూతన కమిటి ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించబడలంటే కమ్యూనిస్టులు కావాలి కార్మిక కర్షకుల సమస్యలు నిలాదియాలంటే ఎర్రజెండా ముందుండాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరాంతరం గ్రామాల్లో ప్రజలను కూడగొట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసే బాధ్యత కమ్యూనిస్టుల పై ఉశీదని ఆయన అన్నారు నిరుద్యోగ యువత పెడదారినా పడకుండా ఉపాధి కల్పించడంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు మన హక్కుల రక్షణకై ప్రతిఒక్కరు ఉద్యమించాల్సినా అవసరం ఉన్నదని అరుపేనా ప్రజలు ఆలోచించాలని కోరారు.అనంతరం గ్రామ



కమిటీ ఎన్నికగ్రామ కార్యదర్శి గా వడలకొండ సుధాకర్ సహాయకార్యదర్శిగా అన్నెపు విష్ణు తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎండీ నుర్నిషా చిలువేరు ఎల్లయ్య వేల్పుల పెద్దరాములు అన్నెపు అజయ్ ఎండీ యాకుబ్ పాషా కుక్కల శోభ తో పాటు 11మందిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పునుతుల మల్లయ్య కూరపటి చంద్రమౌళి ఎండీ రజియా యాకుబ్ ధనలక్ష్మి కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్తున్నారా.. జరభద్రం.!

**పోలీసువారి జాగ్రత్తలు పాటించండి: జిల్లా ఎస్పీ డా. శబరీష్**

మహబూబాబాద్ జనవరి 10 తరంగాలు

సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళ్తారు. పిల్లలకు సెలవులు ఉండడంతో చాలామంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరిష్ సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ఈ విషయంలో మెదక్ జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.



ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్ అధికారులకు తెలపాలి. పోలీసులు మీ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లినవారి ఇండ్లపై నిఘా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రజలు కాలనీలు, ఇండ్లు, పరిసరాలు, షాపింగ్ మాల్స్‌లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. -- ఊరు వెళ్తున్నప్పుడు పకింటివారికి తమ ఇంటి పరిసరాలను గమనించాలని కోరాలని సూచించారు. విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లోని బంగారు నగలు, నగదు ఉంటే, వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. ఎకువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని ఎస్పీ శబరీష్ తెలిపారు. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి,పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా మెదక్ జిల్లా పోలీసు కంట్రోల్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ డా.శబరీష్ సూచించారు.

## కాబోయే ముఖ్యమంత్రి బీసీనే..

**రిజర్వేషన్లపై విచారణ తర్వాతే ఎన్నికల నిర్వహించాలి**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్**




హనుమకొండ, జజనవరి 10 తరంగాలు : బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు దోబూచులాడుతున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీ య అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని వచ్చినప్పుడల్లా అన్ని పార్టీల నాయకులకు 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ గుర్తుకు వస్తోందని విమర్శించారు.బీసీలు మరింత ఉధృతంగా ఉద్యమించకపోతే తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉం దని హెచ్చరించారు. కోర్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విచారణ జరుగుతున్న సమయంలో మున్సిపల్ ఎన్నికలకు అంత తొందర ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం, ప్రతిపక్షాల వైఖ రి ఏమిటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 2028లో బీసీయే ముఖ్యమంత్రి అవుతారని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు బీసీలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వ హించిన రాష్ట్ర బంద్ సందర్భంగా బీసీలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్య క్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మ డి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సొల్తీ సారంగపాణి, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు కల్లూరి పవన్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు బొమ్మ రంజిత్, యువజన జిల్లా అధ్యక్షుడు ఏకం భ్రం, చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు శివ, నాయకులు నాయిని సరస్వతి, పద్మజ, బగ్గి రాజు, సతీష్ పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 10 తరంగాలు : పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత



వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# గుండె జబ్బుల నివారణను మిషన్‌గా తీసుకెళ్లాలి

- విద్యార్థులకు సీపీఆర్ శిక్షణ ఇస్తే వేల ప్రాణాలు కాపాడవచ్చు
- సామాజిక వైద్యుడిగా ప్రజల సమస్యలకు చికిత్స చేస్తున్నాం
- ఫెలోస్ ఇండియా సదస్సు--2026లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






హైదరాబాద్, జనవరి 10 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):

గుండె సంబంధిత వ్యాధులను నివారించాలన్న లక్ష్యంతో సమాజమంతా కలిసికట్టుగా ఒక మిషన్‌లా పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్డియాలజిస్టులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థులకు సీపీఆర్ శిక్షణ అందిస్తే దేశవ్యాప్తంగా అనేక ప్రాణాలను కాపాడగలమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరుగుతున్న ఫెలోస్ ఇండియా సదస్సు--2026లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు దక్షిణాసియా దేశాల నుంచి దాదాపు 500 మంది కార్డియాలజిస్టులు మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను వృత్తి పరంగా డాక్టర్ కాకపోయినా, నిర్వహిస్తున్న పదవీ బాధ్యతల పరంగా సామాజిక వైద్యుడి పాత్రను పోషిస్తూ సమాజంలోని సమస్యలకు చికిత్స అందించే ప్రయత్నం చేస్తున్నానన్నారు. ఇప్పటికే వైద్య వృత్తిలో విజయవంతంగా కొనసాగుతున్న వారు కూడా తమ నాలెడ్జ్‌ను నిరంతరం అప్‌డేట్ చేసుకోవాలనే తపనతో ఈ తరహా సదస్సుల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. నిరంతర అధ్యయనమే అతిపెద్ద విజయ రహస్యమని, నేర్చుకోవడం ఆపేస్తే కెరీర్ అక్కడితోనే ముగిసినట్టేనని వ్యాఖ్యానించారలైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. చాలా మంది డాక్టర్ కావాలని కలలు కంటారైనా అందరికీ ఆ అవకాశం దక్కదని, డాక్టర్లు సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగిన వర్గమని, వారు ప్రాణాలను కాపాడతారని ప్రజలు గాఢంగా విశ్వసిస్తారని గుర్తుచేశారు. అందుకే మనుషుల పట్ల, సమాజం పట్ల వైద్యుల బాధ్యతను ఎప్పటికీ మరిచిపోవద్దని సూచించారుప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ప్రయోజనాల కోసం పాలసీలను మరింత మెరుగుపరచేందుకు వైద్యులతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ దిశగా వైద్యులు తమ సలహాలు, సూచనలతో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఆధునిక సాంకేతికత ప్రపంచాన్ని వేగంగా మార్చుతున్న తరుణంలో ఆరోగ్య రంగం కూడా హైటెక్‌గా మారుతోందని, టెక్నాలజీ పరంగా అప్‌డేట్ అవుతున్నప్పటికీ మానవీయ స్పర్శను ఎప్పుడూ మర్చిపోవద్దని హితవు పలికారఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో గుండె జబ్బుల నివారణను ఒక ఉద్యమంలా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థులకు సీపీఆర్ వంటి ప్రాథమిక ప్రాణరక్షణ నైపుణ్యాలు నేర్పితే అత్యవసర పరిస్థితుల్లో అనేక ప్రాణాలను కాపాడగలమని, గుండె వ్యాధులపై అవగాహన పెరిగితే సమాజం మొత్తానికి మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్య సంరక్షణలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రపంచ స్థాయిలో ఉత్తమ హెల్త్‌కేర్ అందించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారుఈ సదస్సులో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్. ప్రతాప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎ. శరత్ రెడ్డి సహా పలువురు ప్రముఖ కార్డియాలజిస్టులు, వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# 3 హాస్పిటళ్లు.. 30 మెడికల్ క్యాంపులు

**మేడారంలో వైద్య సేవల కోసం ఏర్పాటు**

**జాతరకు వెళ్లే రూట్లలో మరో 42 క్యాంపులు**

**35 అంబులెన్సులు.. 3,199 మంది సిబ్బందితో వైద్య సేవలు**

**ఏర్పాట్లపై అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష**





వరంగల్ ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.50 పడకల ప్రధాన హాస్పిటల్జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎనిమిది రూట్లలో క్యాంపులువివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ - మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

3,199 మందితో వైద్య సైన్యం

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు.

అత్యవసర సేవలకు 35 అంబులెన్సులు

గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

మందుల కొరత రాకూడదు

చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్అబశ్రీశ్రీ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

## మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకండి

**పర్యావరణాన్ని రక్షించండి**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**




ములుగు ప్రతినిధి, జనవరి 10,తరంగాలు : ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్ ను వాడకండి. పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలను మరియు "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకండి"అనే కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులు అటవీ ప్రాంతం లో పర్యావరణాన్ని కాపాడుతూ,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్ల ను ఉపయోగించవద్దని అన్నారు. వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. ప్లాస్టిక్ ప్లేట్స్ కవర్లలో వేడి, వేడి ఆహారం తీసుకోవద్దన్నారు. దానివల్ల జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో భక్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా గాలి, భూమి నీరు ను రక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్,డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ , ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్, రవికాంత్,అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి..

న్యూఢిల్లీ జనవరి 10,తరంగాలు :దేశ చరిత్రలో భారతదేశంపై జరిగిన అనేక దాడులు, అణిచివేతలను గుర్తు చేసుకుంటూ వాటికి ప్రతీకారం తీర్చుకోవాల్సిన అవసరం ఉందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వ్యాఖ్యానించారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రతీకారం అనే భావనను విధ్వంసానికి కాకుండా శక్తి, ప్రేరణగా మలచుకోవాలని ఆయన సూచించారు. ఇందుకోసం దేశ సైనిక సామర్థ్యం, ఆర్థిక బలం, సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.శనివారంనాడు ఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి మాట్లాడిన డోభాల్, భారతదేశం వలసవాదుల పాలనలో ఉన్న కాలంలో జరిగిన అన్యాయాలను గుర్తు చేశారు. ఆ దాడుల్లో లెక్కలేనన్ని మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలు దోచుకోబడ్డాయని, భారత నాగరికతను అణిచివేసే ప్రయత్నాలు జరిగాయని అన్నారు.మన పూర్వీకులు స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలు, త్యాగాలు చేశారని చెప్పారు. భగత్ సింగ్ ఉరి, సుభాష్ చంద్రబోస్ జీవితాంతం సాగిన పోరాటం, మహాత్మాగాంధీ సత్యాగ్రహం దేశానికి స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రపంచంలో జరిగిన అనేక యుద్ధాలకు బలప్రయోగమే కారణమని, శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా జీవించగలమని అన్నారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఆయుధ సంపత్తి ఉన్నా అది వృథనేనని స్పష్టం చేశారు. గొప్ప నాయకత్వం ఎంత ముఖ్యమో వివరిస్తూ నెపోలియన్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. మనది ప్రగతిశీల సమాజమని, ఇతరుల నాగరికతపై లేదా ఆలయాలపై దాడులు చేయడం భారత సంప్రదాయం కాదని చెప్పారు.ప్రతీకారం మంచి పదం కాకపోయినా అది శక్తిమంతమైన భావన అని, దేశం కోసం దానిని సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## చలి తీవ్రతకు వణుకుతున్న ఢిల్లీ..




ఢిల్లీ జనవరి 10,తరంగాలు : దేశ రాజధాని ఢిల్లీలో చలి తీవ్రత పీక్‌కు చేరింది. శనివారం ఉదయం నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 4.2 డిగ్రీలకు పడిపోయింది. ఈ సీజన్‌లో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రతగా వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణ సగటుతో పోలిస్తే ఉష్ణోగ్రతలు 2.7 డిగ్రీల మేర తక్కువగా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్‌లో 4.2, పాలంలో 4.5, లోధీ రోడ్డులో 4.7, రిడ్జ్‌లో 5.3, ఆయానగర్‌లో 4.5 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తీవ్రమైన చలితో నగరవాసులు వణికిపోతూ చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారఅదే సమయంలో నగరమంతా దట్టమైన పొగమంచు కమ్ముకుంది. దృష్టి దూరం దాదాపు శూన్యానికి చేరడంతో రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పొగమంచు ప్రభావంతో విమాన రాకపోకలపైనా పెద్ద ఎత్తున ప్రభావం పడింది. ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చే, వెళ్లే అనేక విమానాలు రద్దుకాగా, కొన్ని ఆలస్యంగా నడిచాయి, మరికొన్నింటిని ఇతర నగరాలకు మళ్లించారుమరోవైపు గాలి నాణ్యత అత్యంత దయనీయ స్థాయికి చేరింది.

# పచ్చని కోనసీమలో ఐదురోజుల ఉత్కంఠకు తెర

**మోరి--5 బావిలో చెలరేగిన మంటలు పూర్తిగా అదుపులోకి**

**దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో విజయవంతమైన ఆర్పివేత చర్యలు**



ఇరుసుమండ, జనవరి 10,తరంగాలు : పచ్చని కోనసీమను కలవరపెట్టిన మోరి--5 డ్రిల్లింగ్ బావి ప్రమాదానికి ఎట్టకేలకు ముగింపు లభించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఈనెల 5న గ్యాస్ లీకేజీ కారణంగా చెలరేగిన భారీ మంటలు ఐదురోజుల అనంతరం పూర్తిగా అదుపులోకి వచ్చాయి. వరుస పేలుళ్లు, ఎగిసిపడిన అగ్నిజ్వాలలతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటలు ప్రారంభమైన నాటి నుంచి చమురు సంస్థకు చెందిన అధికారులు, విపత్తు నివారణ నిపుణులు నిరంతరం శ్రమించారు.

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన నిపుణుల సహకారంతో పాటు అత్యాధునిక పరికరాలను ఉపయోగిస్తూ ప్రమాద ప్రాంతాన్ని పూర్తిగా భద్రపరిచారు.

చివరికి పూర్తిగా దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతోనే మంటలను ఆర్పివేసి, దెబ్బతిన్న భాగాలను తొలగించి బావి మూసివేత పనులను విజయవంతంగా పూర్తిచేశారు. ఆపరేషన్ విజయవంతం కావడంతో విపత్తు నివారణ బృందం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎంపీ హరీష్ స్పందిస్తూ, అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించిన బృందాన్ని అభినందించారు. మంటల కారణంగా నష్టపోయిన రైతులు, స్థానికులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిహారం అందిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TELTEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com